అర్హులందరికీ గృహలక్ష్మి

- ప్రతీ గ్రామంలో 36 మందికి అవకాశం
- తూప్రాన్ మండల సర్వసభ్య సమావేశంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి



మాట్లాడుతున్న గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి

తూప్రాన్: సొంతింటి నిర్మాణం కోసం ఖాళీ స్థలం ఉన్న ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షలు మంజూరు చేస్తుందని గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి అన్నారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ స్వప్న అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి గడా ముత్యంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 10 వేల మందికి గృహలక్ష్మి ద్వారా ఇళ్లు మంజూరు చేశారన్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి 36 ఇళ్ల చొప్పున అర్హులైన వారిని ఎంపిక చేయాలని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సూచించారు. చిన్న గ్రామాల్లో తక్కువ మందిని మిగతా గ్రామాల్లో అమలు చేస్తామన్నారు. మూడు విడతల్లో రూ.3లక్షలు అందించబడుతాయని వివరించారు. ఇందుకు సంబంధించిన అర్హులైన వారి జాబితాను రెండు, మూడు రోజుల్లో అందజేయాలన్నారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గడా ప్రత్యేక నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. దీంతో ప్రతీ వెయ్యి మంది జనాభా ఉన్న గ్రామానికి రూ.15 లక్షలు, ఆపై జనాభా కలిగిన గ్రామాలకు రూ.20 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామన్నారు. ఈ నిధుల ద్వారా సీసీ రోడ్లు మినహా మిగతా పనులు గ్రామాభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రెండు, మూడు నెలల్లో గ్రామాల్లో గుర్తించిన పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అంతకు ముందు మండలంలోని ఆయా శాఖల అధికారులు గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను సమావేశంలో వివరించారు. ముఖ్యంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో గ్రామాల్లో దివ్యాంగులకు మొబైల్ వ్యాన్ ద్వారా ఉచితంగా బస్‌పాస్‌లు అందజేస్తున్నట్లు మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు దివ్యాంగులను గుర్తించి వివరాలు అందజేస్తే వారికి బస్‌పాస్‌లు అందజేస్తామన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశం కోసం పక్కా భవనాలు లేవని, త్వరగా మంజూరు చేయాలని ఐకేపీ ఏపీఎం రుక్మిణి కోరారు. సమావేశంలో ఎంపీడీఓ అరుంధతి, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

దళిత సంఘాల డిమాండ్


మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: దళితుల సమగ్ర అభివృద్ధి కోసం దళిత బంధును అమలు చేయాలని వివిధ దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం మెదక్‌లో దళిత సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు మసాయిపేట యాదగిరి, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ.. రెండో విడత దళితబంధు పథకం అమలు కోసం విడుదల చేసిన జీఓలో కాల పరిమితి లేదని, దరఖాస్తులను ఎక్కడ చేసుకోవాలో ఆదేశించలేదన్నారు. లబ్ధిదారులను ఆన్‌లైన్‌లో ఎంపిక చేసే పద్ధతిని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అప్పాజిపల్లి సురేశ్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాతూరి రాజు, లద్ద నర్సింలు, మురళి, సామ్యూల్, మైస రాములు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి


మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

నర్సాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ నర్సాపూర్ జాయింట్ సెక్రటరీ అక్షయ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూసి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పాఠశాలల మూసి వేసే కార్యక్రమంలో అక్షయ్‌గౌడ్‌తో పాటు ఏబీవీపీ నాయకులు సుజిత్‌రెడ్డి, గణేశ్, కార్తిక్, కిషోర్, అర్జున్, అభి, ఆవేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత భవన నిర్మాణ పనుల పరిశీలన

తూప్రాన్: పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయం(సమీకృత భవనం) రెండు నెలల్లో అందుబాటులోకి వస్తుందని గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి అన్నారు. సోమవారం భవన నిర్మాణం పనులను పర్యవేక్షించారు. అంతకు ముందు ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించి, వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ అమర్‌సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, ఎంపీపీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు

మనోహరాబాద్(తూప్రాన్): తెలంగాణ ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను ఎంపీపీ పురం నవనీత అందజేశారు. సోమవారం మనోహరాబాద్ మండల కార్యాలయం వద్ద మండలంలోని పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విఠల్‌రెడ్డి, డిపో మేనేజర్ సుధాకర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు పూల అర్జున్, నర్సయ్య, నాగభూషణం, నాయకులు భిక్షపతి, ఆర్టీసీ అధికారులు నర్సింలు, వెంకటేష్ తదితరులున్నారు.

క్లుప్తంగా

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని అంబేడ్కర్ సమీపంలో సోమవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో జూన్ 30న జరిగే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని దానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గర్గుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. డిమాండ్ల సాధనకై ఈనెల 30న ఇందిరా పార్క్‌లోని భారీ బహిరంగ సభను గ్రామ, మండల, జిల్లా కమిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జనగమ స్వామి, రామాయంపేట మండల అధ్యక్షుడు మద్దూరి రాజేందర్ మాదిగ, మద్దూరి ప్రవీణ్, మల్లుపల్లి శేఖర్, తుడుం భానుప్రసాద్, శేభుగళ్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బడి బస్సు ప్రారంభం


బస్సును ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని టీ.మాందాపూర్ నుంచి గజగట్లపల్లి మీదుగా చిన్నశంకరంపేటకు బడి బస్సును సోమవారం ప్రారంభించారు. పాఠశాల సమయంలో ఆర్టీసీ బస్సును ప్రారంభించగా టీ.మందాపూర్, టీ.మాందాపూర్ తండా, గజగట్లపల్లి గ్రామాల సర్పంచ్‌లు భిక్షపతిగౌడ్, శారద, మీనా కొబ్బరికాయలు కొట్టి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాధవిరాజు, మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి గోడ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని సికింద్లాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామ పరిధిలో ఉన్న గ్రామ కంఠం సర్వే నంబరు 307లో ఉన్న మూడు గుంటల భూమిని ఆక్రమించుకొని గోడ నిర్మాణం చేపట్టారని ఎల్లమ్మ కాలనీ వాసులు ఆరోపించారు. కాలనీ ప్రజలు నడిచే రోడ్డుని కబ్జా చేసి గోడ నిర్మాణం చేపట్టడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. రోడ్డు కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్ చారికి వినతిపత్రం అందజేశారు.

వాహనాల తనిఖీ

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో పోలీస్‌లు వాహనాల తనిఖీ నిర్వహించారు. సోమవారం చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ ఎదురుగా మెదక్ - చేగుంట ప్రధాన రహదారిపై వహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ చాలన్‌లు వసూలు చేయడంతో పాటు హెల్మెంట్ లేకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు.
26ఎండికె63. చిన్నశంకరంపేట మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్‌లు

పింఛన్ డబ్బులపై వృద్ధుల ఆందోళన

అల్లాదుర్గం(మెదక్): వృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్ డబ్బులను పోస్ట్‌మాన్ ఇవ్వకుండా ఆపుతున్నాడని వృద్ధులు ఆరోపించారు. మండలంలోని ముప్పారం గ్రామంలో అర్హులైన వృద్ధులకు పోస్టాఫీస్ ద్వారా రూ.2,016 పింఛన్ అందిస్తున్నారు. కాగా పోస్ట్ మాన్ వేయి రూపాయలను తమకు ఇవ్వకుండా వేరే స్కీం కోసం ఆపుతున్నాడని, రెండు ఫొటోలు తీసుకువచ్చి ఇవ్వాలని, వివరాలు తర్వాత చెబుతానంటున్నాడని తెలిపారు. స్కీంలో చేరకుంటే పక్క గ్రామానికి వెళ్లి పింఛన్ తీసుకోవాలని చెబుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోస్టుమాన్ గణ్యానాయక్‌ను వివరణ కోరగా.. మహిళ సమ్మాన్ యోజన పథకం కోసం తీసుకున్నాని, వెయ్యి డిపాజిట్ చేస్తే రెండేళ్ల తర్వాత వడ్డీతో ఇస్తారని, స్కీం వివరాలు చెబితే వారే ఇచ్చారని తెలిపాడు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థిక సాయం**

నిజాంపేట(మెదక్): మండలంలోని మృతుల కుటుంబాలకు జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రం నిజాంపేటలోని అయ్యవారు(తిరునహరి) శ్రీరాములు అప్పుల భారం ఎక్కువ అవడంతో ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో వారి కుటుంబానికి జెడ్పీటీసీ రూ. 5 వేలతో పాటు 50 కేజీ బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మధ్య కాలంలో ఆత్మహత్య చేసుకున్న గుడ్ల లక్ష్మి కుటుంబానికి కూడా రూ. 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండలాధ్యక్షుడు జాల పోచయ్య, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గర్గుల శ్రీనివాస్, జనగామ స్వామి, తిప్పనగుల్ల గ్రామ అధ్యక్షుడు రాములు, శ్రీకాంత్, లద్దస్వామి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన కొత్తొల కృష్ణయ్య, ఆట్నాగారి మల్లేశ్‌లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా సోమవారం పరామర్శించి రూ.5 వేల చొప్పున నగదు, నిత్యావసర సరుకులు ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన పిల్లుట్ల శంకర్, తాటిపల్లి లక్ష్మీ నర్సయ్య, గుండా శంకరయ్య, సామల కృష్ణయ్యలు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 వేల చొప్పున నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళశ్రీశైలం, ఉప సర్పంచ్ నవీన్, బీఆర్‌ఎస్ నాయకులు రాంచంద్రంగౌడ్, మహేశ్‌గౌడ్, అనిల్, వెంకట్‌రెడ్డి, వినోద్, నగేశ్ తదితరులు ఉన్నారు.

◆ **అమెరికాలో విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి**

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని రెడ్డీ కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వల్లకాటి బాల్‌రాజ్ అమెరికాలో గుండెపోటుతో మృతి చెందాడు. అమెరికాలో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లిన బాల్‌రాజ్ అక్కడ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని ఇండియా రప్పించనున్నారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

శివ్వంపేట(నర్సాపూర్): విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మండల విశాంత్రి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి వినతిపత్రం అందజేశారు.

◆ **పాఠశాల ప్రహరీ పనులు ప్రారంభం**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం నర్సంపల్లి పెద్దతండాలో మన ఊరు - మన బడి పథకంకింద ఎంపికై న ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణానికి సోమవారం జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ సబిత శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ చత్రియా నాయక్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాషానాయక్, నార్సింగి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, ప్రధాన కార్యదర్శి భూపతిరాజు, నార్సింగి సహకార సంఘం డైరెక్టర్ బిక్యానాయక్, ఈఓ బాలు, తదితరులు పాల్గొన్నారు.

◆ **పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు**

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల అధ్యక్షుడు శశి మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శేషు, తరుణ్, నరేశ్, శివరాజ్, వెంకటేశ్, శివ, నాని తదితరులున్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను, మోడల్‌స్కూల్ విద్యార్థులను పాఠశాల నుంచి బయటకు పంపించి ఏబీవీపీ విద్యార్థి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

కొల్చారంలో..

కొల్చారం(నర్సాపూర్): ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం మండలంలోని రంగంపేటలో ఏబీవీపీ నాయకులు విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

◆ **త్వరలో పూర్వవైభవం**

మెదక్‌జోన్: టీడీపీకి తెలంగాణలో పూర్వవైభవం రాబోతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే గంగాధర్‌రావు అన్నారు. సోమవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. త్వరలో అన్ని మండలాల్లో కమిటీలు త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అఫ్జల్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఏ.కే రమేశ్ చందర్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి రామస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **రూ. లక్ష సహాయానికి 603 దరఖాస్తులు**

కౌడిపల్లి(నర్సాపూర్): చేతి వృత్తిదారులకు ప్రభుత్వం అందిచనున్న రూ. 1ల ఆర్థిక సహాయానికి మండలంలో 603 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బలరాం తెలిపారు. కాగా గ్రామాల వారికి పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు దారుల జాబితాను అందజేశారు. ఇందులో 9 దరఖాస్తులు డబుల్ ఎంట్రీ అయ్యాయన్నారు. 512 దరఖాస్తులు వృత్తిదారులు ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మరో 80 మంది ఇతరులు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విచారణ చేయనున్నట్లు చెప్పారు.

◆ **నవోదయకు ఎంపిక**

పాపన్నపేట (మెదక్): పాపన్నపేట మండల కేంద్రానికి చెందిన శ్రీవిద్య పాఠశాలకు చెందిన విద్యార్థి శశాంక్ నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ విఠలాక్షప్ప, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

◆ **చేయూత**



మనోహరాబాద్(తూప్రాన్): కొన్ని రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమై వీధిన పడిన మిత్రునికి అండగా ఉండాలనే సంకల్పంతో తోటి మిత్రులు చేయూత నిచ్చారు. మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లి పోచయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో తమ వంతుగా సాయంగా కాళ్ళకల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న 2000-2001 తోటి బ్యాచ్ మిత్రులు ఆదివారం రాత్రి కొండాపూర్‌లో పోచయ్యకు రూ. 30 వేల ఆర్థిక సహాయం చేశారు.

◆ **28న అల్లాదుర్గంలో సర్వసభ్య సమావేశం**

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ఎంపీపీ సర్వసభ్య సమావేశం ఈ నెల 28 మధ్యాహ్నం 2 గంటలకు అధ్యక్షుడు అనిల్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలంలోని ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

సమయపాలన పాటించని అధికారులు

12 గంటలు దాటినా.. ఖాళీ కుర్చీలే దర్శనం


ఇంజనీర్ విభాగంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ అధికారులు సమయ పాలన పాటించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 12 గ ంటలు దాటినా.. కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. అడిగేవారు లేక పోవడంతో అంతా వారి ఇష్టారాజ్యంగా జరుగుతోంది. బయోమెట్రిక్ ఉన్నా.. అధికారుల్లో సమయ పాలన పాటించక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. సోమవారం వివిధ పనులపై మెదక్ మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చిన ప్రజలు ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్య ధోరణిపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయమే కదా? తమ ఇష్టమొచ్చిన సమయానికి రావొచ్చన్న వారి ధీమా ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇంజనీర్, రెవెన్యూ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తప్ప రెగ్యులర్ ఉద్యోగులు ఏ ఒక్కరు కనిపించక గమనార్హం. ఈ విషయమై మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ దృష్టికి తీసుకెళ్లగా ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్ తెప్పించుకొని పరిశీలించగా ఏ ఒక్క ఉద్యోగి సంతకం చేయక పోవడం కనిపించింది. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ జానకీరాంసాగర్‌ను వివరణ కోరగా.. తాను ప్రజావాణిలో ఉన్నానని, వచ్చాక పరిశీలిస్తానని తెలిపారు.

ఉత్సాహంగా పఠనోత్సవం

జిల్లా వ్యాప్తంగా సోమవారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు పఠనోత్సవం ఉత్సాహంగా ప్రారంభించారు. విద్యార్థులు పుస్తకాలు బాగా చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


రేగోడ్(మెదక్): మాట్లాడుతున్న ఎంపీటీసీ నర్సింలు


అల్లాదుర్గం బాలికల పాఠశాలలో..


చిన్నశంకరంపేటలో..


పెద్దశంకరంపేట(మెదక్): చీలాపల్లి పాఠశాలలో..


చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో..

సీసీ కెమెరాలపై అవగాహన


మాట్లాడుతున్న సీఐ జార్జ్

అల్లాదుర్గం(మెదక్): ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరి ఒక్కరి సహకారం తీసుకుంటున్నామని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. సోమవారం రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిణి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్టవిటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్తాయన్నారు. గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే గ్రామాల్లో కమ్యూనిటి కనెక్టవిటి పోగ్రామ్ చేపడుతున్నట్లు చెప్పారు. సరైన పత్రాలు లేని 29 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలను కాపాడగలమన్నారు. అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, రేగోడ్ ఎస్ఐ సత్యనారాయణ, టేక్మాల్ ఎస్ఐ రమేశ్, పెద్ద శంకరంపేట ఎస్ఐ బాల్‌రాజ్‌లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


తూప్రాన్: తహసీల్దార్ కార్యాలయం వద్ద వినతి పత్రం ఇస్తున్న సంఘం నాయకులు

మెదక్ కలెక్టరేట్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు అన్నారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ రెండు డీఆర్‌లను వెంటనే చెల్లించాలని, నెలల తరబడి ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే అందజేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీష్‌చంద్ర, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, సభ్యులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో తహసీల్దార్ నాగవర్ధిన్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో మండలాధ్యక్షుడు వెంకటరమణ, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో తహసీల్దార్ కిషోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రమేశ్‌బాబు, ఉపాధ్యక్షుడు దశరథ రాములు, అసోసియేట్ అధ్యక్షుడు సుధాకర్, కోశాధికారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో తహసీల్దార్ లక్ష్మణబాబుకు వినతిపత్రం అందించిన వారిలో సంఘం అధ్యక్షుడు కరణం నర్సింలు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సూర్యప్రకాశ్, రాజేశ్వర్, ముత్యంరెడ్డి, పోచయ్య, చక్రపాణి, వెంకట్‌రెడ్డి, మహిపాల్, షబీరా, పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో తహసీల్దార్ మధుసుదన్‌కు వినతిపత్రం అందించిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు విఠయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, తదితరులున్నారు.

తూప్రాన్: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని మండలంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు విద్యాసాగర్, శ్రీనివాస్, బిక్షపతిగౌడ్, రాజయ్య, మల్లారెడ్డి, నర్సింలు, హరిప్రసాద్, నాగభూషణం, రాములుగౌడ్, చార్లెస్, నార్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్‌కి వినతిపత్రం అందజేసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మండలాధ్యక్షుడు శెట్టయ్య, కార్యదర్శి రాములు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కొల్చారం(నర్సాపూర్): పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పూర్తి అండగా ఉంటామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎర్ర బీముడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దీంతో సోమవారం రాజిరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు గోవర్దన్, అనిల్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అక్రం, మధుసూదన్ రెడ్డి, నాయకులు ఉన్నారు.